## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్



భోగారం గ్రామానికి చెందిన కల్యాణికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**కీసర, జూలై 29:** నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో దోహదం చేస్తుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మండల పరిధి భోగారం గ్రామానికి చెందిన గడ్డం కల్యాణికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కును సోమవారం ఎమ్మెల్యే వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకొన్నవారందరికి ప్రభుత్వం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రాంరెడ్డి, భూపాల్, కృష్ణ, రఘుఉన్నారు.

## ప్రణాళికాబద్ధంగా డివిజన్ అభివృద్ధి



సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్, జూలై 29:** ప్రణాళికాబద్ధంగా డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నామని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని నార్త్ కల్యాణపురికాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సోమవారం బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కొకొండ జగన్, బింగి శ్రీనివాస్, శ్రీనివాస్, బాలు గౌడ్, బంటి గౌడ్, మార్క శ్రీను, గణేష్, కాలనీ అధ్యక్షుడు శివారెడ్డి, నర్సింహులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కీసరగుట్టలో స్వామివారికి పల్లకీసేవ



పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు, ఆలయ చైర్మన్‌లు

**కీసర, జూలై 29:** కీసరగుట్ట శ్రీ భవానీరామలింగేశ్వరస్వామికి సోమవాం పల్లకీసేవను ఘనంగా నిర్వహించారు. గర్భాలయంలో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మూలవిరాట్‌స్వామివారికి తేనే, ఆవుపాలు, పంచామృతంతో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మెరుగైన వేతన ఒప్పందానికి కృషి



మాట్లాడుతున్న కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ

**మేడ్చల్, జూలై 29:** ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందానికి కృషి చేయనున్నట్లు కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ అన్నారు. మేడ్చల్ పారిశ్రామిక ప్రాంతంలోని రాణే ఇంజన్ వాల్వ్స్ లిమిటెడ్ కంపెనీ బీఆర్‌టీయూ అనుబంధ కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు యాజమాన్యంతో పరిచయ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామన్నారు. అనంతరం కార్మిక సంఘం అధ్యక్షుడిగా మర్రి రాజశేఖర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారాయణ, సలహాదారులుగా ప్రభాకర్, రమేష్, నాగరాజు, ఉపప్రధాన కార్యదర్శిగా యాదగిరి, ఉపాధ్యక్షులుగా వెంకట్రావు, గోపాల్, చంద్రశేఖర్, అర్గనైసింగ్ సెక్రటరీలుగా వెంకటేశ్వరరావు, రాజేశ్వరరావు, కార్యాలయ కార్యదర్శిగా సుదర్శన్, కోశాధికారిగా జీవన్‌రెడ్డిను ఎన్నుకున్నారు.

## దివ్యాంగులకు వీల్ చైర్లు అందజేత

అల్లాపూర్, జూలై29: బంజారహిల్స్ లయన్ 320ఏ అధ్యక్షుడు కెల్లా వెంకట్‌రావు ఆధ్వర్యంలో ఆయన తల్లిదండ్రులు కెల్లా సన్యాసిరావు, నారాయణమ్మ దంపతుల చేతులమీదుగా అర్హులైన దివ్యాంగులకు వీల్‌చైర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్‌రావు మాట్లాడుతూ.. దివ్యాంగులు ఎవరిమీద ఆధారపడకుండా తమ పని తాము చేసుకుని ఆత్మగౌవరం తో బతకాలనే సదుద్దేశంతో మూడుచక్రాల సైకిళ్లను పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలోమంగి వెంకటరమణ, బొడ్డు బుచ్చయ్య, ఉచ్చుల వెంకటేశ్వర్లు, జనసేన ఇన్‌చార్జి చినిమిల్లి చంద్రశేఖర్, చిరంజీవి రాజు, కెల్లా వెంకటరమణ, గోర్ల సత్యానారాయణ, వెంకటేశ్, మురళీ, శ్రీను, రాంబాబు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


**JAGRUTI CO-OPERATIVE URBAN BANK LTD.**
# 37-77/1, Defence Colony, Secunderabad-500 094. T.S.
www.jagrutibank.com
Ph : 040-27112521, 9392567208

**NOTICE FOR 24th ANNUAL GENERAL MEETING**

Dear Shareholder,

Notice is hereby given that the 24th Annual General Meeting of the Shareholders of **JAGRUTI COOPERATIVE URBAN BANK LTD** will be held on **Thursday, the 15-08-2024 at 10.30 a.m. at MAHABODHI FUNCTION HALL,** J.J. Nagar Colony, Near Neredmet 'X' Road, Sainikpuri, Secunderabad-94., to transact the following business. We shall appreciate your presence and participation.

**Agenda**
1. Chairman's address
2. To Confirm the minutes of the last AGM held on 13.08.2023.
3. To approve the Balance sheet and Profit and Loss account of the Bank as on 31.03.2024
4. To confirm the admissions/ withdrawal of membership of shareholders during 2023-24.
5. To approve the recommendation of the Board of Directors to declare Dividend
6. To approve the appointment of Statutory Auditors for the year 2024-25
7. To approve write off of Bad debts during the year 2023-24
8. To approve Budget of Business for the year 2024-2025
9. Any other points with the permission of the Chair.

By Order of the Chairman and Board of Directors

Sd/-
**Chief Executive Officer**
Place: Secunderabad
Date : 30-07-2024


# కూల్చివేసినా..ఆగని అక్రమ నిర్మాణాలు



హబ్సిగూడ-రామంతాపూర్ ప్రధాన రహదారిలో ఇటీవల అధికారులు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసినా మళ్లీ నిర్మిస్తున్న దృశ్యం

- కాప్రా, ఉప్పల్ సర్కిల్‌లో చర్యలు శూన్యం
- టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరుపై అనుమానాలు

**ఉప్పల్, జూలై 29:** ఫొటోలు, ఉన్నతాధికారుల రిపోర్టు కోసమే అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు కాప్రా, ఉప్పల్ సర్కిల్ అధికారుల తీరుకు అద్దం పడుతుంది. అందుబాటులో ఉండటం లేదని, ఫిర్యాదు చేస్తామంటే ఫోన్‌లో కూడా దొరకడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగిస్తున్న ఎలాంటి చర్యలు ఉండవ్... ఫిర్యాదులు వస్తే నోటీసులతో సరిపెడతారు. ఆన్‌లైన్, ప్రజావాణి ఫిర్యాదులు పట్టించుకోరు... తప్పనిసరిగా వత్తిడి వస్తే తప్పా చర్యలకు అధికారులు ముందుకురారు.అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం వాకి వత్తాసు పలుకుతుంది. ఫలితంగా వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. నిర్మాణాలను కూల్చివేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాల వస్తే పేద, మధ్యతరగతి ప్రజల అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, ఉన్నతాధికారులకు రిపోర్టులు అందజేస్తారు. బడాబాబుల భవనాలను మాత్రం ఇటుకలు తొలగించడం, గోడలను కూల్చడం, స్లాబ్‌పై రంధ్రాలు చేయడంతో సరిపెడతారు. మళ్లీ కట్టుకోండి అంటూ ఉచిత సలహాలు కూడా ఇస్తున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి.

**ఉప్పల్, కాప్రా సర్కిల్‌లో... కూల్చినా మళ్లీ కట్టేస్తాం...**

ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఇటీవలి ఫిర్యాదులు రావడంలో రామంతాపూర్, ఉప్పల్, హబ్సిగూడ ప్రాంతంలోని పలు నిర్మాణాలను కూల్చివేశారు.నామమాత్రపు కూల్చివేతలు చేపట్టి, చేతులు దులుపుకున్నారు. మళ్లీ నిర్మించకుండా చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. హబ్సిగూడ-రామంతాపూర్ ప్రధాన రహదారిలో ఇటీవలే ఓ నిర్మాణాన్ని కూల్చివేశారు. కానీ రోజులు గడువక ముందే యథేచ్ఛగా మళ్లీ నిర్మాణం చేపడుతున్నారు. రామంతాపూర్‌లో బహుళ అంతస్తులు నిబంధనలకు విరుద్ధంగా కట్టడంతో నామమాత్రపు కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేసిన రోజే మళ్లీ నిర్మించడం గమనార్హం. కూల్చివేసిన కట్టడాలను మళ్లీ నిర్మిస్తే అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారు. కానీ ఎలాంటి చర్యలు లేకపోవడంతో అక్రమ నిర్మాణదారులకు అవకాశంగా మారింది.

**జడ్సీగా ఐఏఎస్ వచ్చినా మారని విభాగాల పనితీరు**

ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి రావడంతో చాలా వరకు మార్పులు జరుగుతాయని భావించారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటారని, నిబంధనలు ఉల్లంఘించేవారిని ఉపేక్షించరనే వాదనలు వినిపించాయి. కానీ గతం కంటే అధికంగా అక్రమ నిర్మాణాలు వెలుస్తుండడంతో ఏ అధికారి వచ్చిన మాకేమి అన్నట్లుగా అధికారుల తీరు ఉన్నదని స్థానికులు చర్చించుకుంటున్నారు.నాచారంలోని అంబేద్కర్ విగ్రహ సమీపంలో గతంలో కూల్చిన షెడ్డు మళ్లీ నిర్మించడం, ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడలో కూల్చివేసిన నిర్మాణాలను మళ్లీ చేపట్టడంపై అవినీతికి ఆస్కారం ఏర్పడుతుందని, వీటిపై ఉన్నతాధికారులు దృష్టిసారించాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా ఫలహార బండ్ల ఊరేగింపు



రామంతాపూర్‌లో ఫలహారం బండి ఊరేగింపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- బండ్ల ఊరేగింపును ప్రారంభించిన ఎమ్మెల్యే 'బండారి'
- అమ్మవారికి భక్తుల ప్రత్యేక పూజలు
- ఆకట్టుకున్న డప్పువాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలు



ఉప్పల్: బోనాలను అమ్మవారికి సమర్పించేందుకు వెళ్తున్న మహిళలు

**నేరేడ్‌మెట్, జూలై 29:** అమ్మవారి ఆశిస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నా రు. సోమవారం నేరేడ్‌మెట్ సప్తగిరికాలనీ ,వినాయకనగర్ డివిజన్‌లోని అమ్మవారి ఆలయాల్లో అమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, జీఎన్‌వి సతీష్‌కుమార్, వెంకటేష్‌యాదవ్, బీకేశ్రీనివాస్, శ్రీనివాస్, నాగరాజు, సత్యనారాయణ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు ఈశ్వర్ యాదవ్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్‌యాదవ్,రవికుమార్ యాదవ్,శ్రీశైలం యాదవ్, ఎస్ ఆర్ ప్రసాద్, చెన్నారెడ్డి, చంద్రశేఖర్, సాయి, కృష్ణ, శ్రీనివాస్ యాదవ్ అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

- **రామంతాపూర్:** రామంతాపూర్‌లో బీఆర్ఎస్ యువనాయకుడు బోసాని పవన్‌కుమార్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫలహారం బండి ఊరేగింపును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డితోకలిసి ప్రత్యేక పూజలు చేశారు.చందన్ నాయక్ మిత్ర బృందం డప్పువాయిద్యాలు,ఆహుతులనుఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యేను, రాగిడిని నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలోకార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్‌రావు, పాల్గొన్నారు.
- **మల్కాజిగిరి:** బోనాల పండుగ సందర్భం గా సోమవారం మల్కాజిగిరి డివిజన్ శ్రీకృష్ణనగర్‌లోని అమ్మవారి ఆలయంలో ఎంపీ ఈటల రాజేందర్ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలోకార్పొరేటర్ శ్రవణ్, శరత్‌యాదవ్ ఉన్నారు.
- **మల్లాపూర్:** చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జుననగర్ కాలనీ, ఎంఆర్‌ఆర్‌లనీ, ద్వారకాపురి, శ్రీలక్ష్మీనర్సింహకాలనీ, మీనాక్షినగర్ పోచమ్మ ఆలయం వద్ద ఎన్ఎన్‌సీ యూత్ బా య్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఉరేగిం పు కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై పూజల్లో పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకుడుమహేశ్‌గౌడ్, శంక ర్,సిద్దు, అర్జున్, యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.
- **ఉప్పల్:** నాచారంలోని వీఎస్‌టీకాలనీలో దేవు డు అంజమ్మ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలతో కలిసి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం సెల్ స్టేట్ కన్వీనర్ సంపత్, యూత్ కాం గ్రెస్ రాష్ట్ర నాయకులు సంతోష్‌రెడ్డి, స్రవంతి, సత్యవతి, రేణుక, నిఖిత, బుజ్జమ్మ పాల్గొన్నారు.



వినాయకనగర్‌లోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



మల్కాజిగిరి: శ్రీకృష్ణనగర్‌లోని ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

## బ్రాహ్మణ సేవా వాహిని
## రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాకేశ్‌కుమార్



నియామక పత్రాన్ని అందుకుంటున్న కొండపల్లి రాకేశ్‌కుమార్

కుత్బుల్లాపూర్, జూలై29 :బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొంపల్లి జయభేరి ప్రాంతానికి చెందిన యూత్ అధ్యక్షులు కొండపల్లి రాకేశ్‌కుమార్ నియామకమయ్యారు. బీఎస్‌వీ ఫౌండర్ శేషం రఘుకిరణాచార్యులు, మాజీ ఎంపీ సముద్రాల వేణుగోపాలాచార్యులు నియామక పత్రాన్ని అందించారు. సుదర్శన్ లైవ్ టీవీ ఫౌండర్ కృష్ణ ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని అందజేసి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్, జూలై 29 : రాష్ట్రంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర క్రిస్టియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ రాక్‌చర్చిలో సోమవారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని క్రైస్తవులతో పాటు పాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక నేతలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, సానుకులంగా స్పందించిన దీపక్‌జాన్ క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రైస్తవ సోదరులు తమ హక్కులను వినియోగించుకోవాలని సూచించారు.

## ప్రమాద బాధితుడిని కాపాడిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు

**ఉప్పల్, జూలై 29 :** ప్రమాదానికి గురైన వ్యక్తిని ట్రాఫిక్ పోలీసులు సకాలంలో స్పందించి, ప్రాణం కాపాడారు. పోలీసు వాహనంలో ఆసుపత్రికి తరలించి, మానవత్వం చాటుకున్నారు. చిలుకానగర్ నుంచి మేడిపల్లి వైపునకు సోమవారం రాత్రి భార్యతో వాహనంపై ఇంటికి వెళ్తున్న వ్యక్తి ఒక్కసారిగా బ్రీతింగ్ సమస్యతో కిందపడిపోయాడు. చిలుకానగర్ ప్రాంతంలో రోడ్డుపై గుంతలను పూడ్చివేత పనులు చేయిస్తున్న ట్రాఫిక్ సీఐ లక్ష్మిమాధవి, ఇన్‌స్పెక్టర్ సూర్యానాయక్ గమనించి, వెంటనే అత్యవసర చికిత్స కోసం పోలీస్ వాహనంలో ఉప్పల్‌లోని టీఎక్స్ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో ఆసుపత్రికి తరలించడంతో వైద్యసేవలు అందించిన డాక్టర్లు ప్రమాదంలేదని చెప్పారు. బాధితుడు ఐటీసీ లిమిటెడ్ ఉద్యోగి బీపేష్‌గా గుర్తించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది శ్రీకాంత్, శివకుమార్, కొంగర శ్రీకాంత్ పాల్గొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి, సహాయం అందించిన పోలీసులను ట్రాఫిక్ డీసీపీ మనోహర్ అభినందించారు. సేవలతో పాటు ఆపదలోను ఆదుకోవడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఆసుపత్రిలో బాధితుడి ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్న ట్రాఫిక్ సీఐ లక్ష్మిమాధవి

# స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి



ఆల్విన్‌కాలనీ డివిజన్ ఉషాముళ్లపూడి దారిలో భవ్యాస్ తులసీవనం వద్ద కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు ఆదివారం పర్యటించారు. జగద్గిరిగుట్ట గాజులరామారం ఎల్లమ్మ బండ సహా జాతీయ రహదారి మీదుగా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నందువల్ల ప్రమాదాలకు ఆస్కారం లేకుండా స్పీడ్ బ్రేకర్లు ఏర్పా టు చేయాలని తులసీవనం వాసులు పోలీసులను కోరారు. కీలకమైన ఉషాముళ్లపూడి దారిలో డివైడర్ల నిర్మాణం ద్వారా ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలకు ఆస్కారం ఉండదన్నారు. పాదచారులు, వాహనదారులు కాలనీ వాసుల భద్రత దృష్ట్యా వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. వీలైనంత త్వరగా నివారణ చర్యలు చేపడుతామని పోలీసులు పేర్కొన్నట్లు కాంగ్రెస్ మహిళా నేత సత్తూర్ శిరీష పేర్కొన్నారు. ఈ పర్యటనలో ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, ఇతర అధికారులు సిబ్బంది, తులసీవనం వాసులున్నారు. **– మియాపూర్, జూలై 29**

## నేడు డయల్ యువర్ ఆర్ఎం

**ఘట్‌కేసర్,జూలై29:** ప్రయాణికులు రవాణా సంబంధిత సమస్యల పరిష్కారానికి ఈనెల 30 మంగళవారం డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమాన్ని ఆర్టీసీ నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ డీఎం హెచ్ శ్రీనివాస్ తెలిపారు.ఉప్పల్,కుశాయిగూడ,చెంగిచెర్ల డిపోల పరిధిలోని ఆయా బస్‌రూట్లకు సంబంధించి ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు ఆయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం సాయం త్రం 3 నుంచి 4గంటల వరకు కొనసాగుతుందని వివరించారు.ఉప్పల్ డిపో బస్సులకు సంబంధించి ఫోన్ నంబర్ 9959226140, చెంగిచెర్ల డిపో బస్సులకు, నంబర్ 7893088433,కుశాయిగూడ డిపో బస్సుల సమస్యల కొరకు నంబర్ 9959226145 కు ఫోన్ చేసి వివరించాలని కోరారు.

## పశువులపై కుక్కల దాడులు



కుక్కల దాడిలో గాయపడిన ఆవు

**మేడ్చల్ రూరల్, జూలై 29:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గుండ్లపోచంపల్లి గ్రామానికి చెందిన నరేందర్‌రెడ్డికి చెందిన ఆవు, దూడ మేతకు వెళ్లగా సోమవారం మూకుమ్మడిగా కుక్కలు వాటిపై దాడి చేసి చెవులు, గొంతుపై తీవ్రంగా గాయపర్చాయి. ఐదు రోజుల క్రితం చిన్నారిని తీవ్ర గాయపర్చిన సంఘటన చోటు చేసుకోగా సోమవారం పశువులపై దాడి చేసి గాయపర్చడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కుక్కల దాడులు పెరిగిపోతున్నా మున్సిపల్ అధికారులు, పాలకవర్గ సభ్యులు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

**ఘట్‌కేసర్,జూలై29:** సీనియర్ సిటిజన్ ఘట్‌కేసర్ మండల శాఖ నూతన కమిటీని సోమవారం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు తోట రంగయ్య తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుడు వి.నర్సింహారావు,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీఎస్ఎన్ చౌదరి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.వెంకట్రామారెడ్డిల ఆధ్వర్యంలో ఘట్‌కేసర్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు.అధ్యక్షుడుగా తోట రంగయ్య,ఉపాధ్యక్షుడు పల్లె యాదిరెడ్డి,ప్రధాన కార్యదర్శి బత్తుల మల్లారెడ్డి,సంయుక్త కార్యదర్శిలు శ్రీరాం సోమయ్య, ఎన్నారెడ్డి,కోశాధికారి జిల్లెల్ల పోచిరెడ్డి,కార్యవర్గ సభ్యులుగా చిలకమారి కృష్ణ, ఎ.నాగరాజు,యం. ముత్యాలు గౌడ్‌లు ఎన్నికయ్యారు.

## ఇరువర్గాలపై కేసు

**శామీర్‌పేట్, జూలై 29:** దాడి ఘటనలో ఇరువర్గాలపై కేసు నమోదైన సంఘటన శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అద్రాస్‌పల్లిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అద్రాస్‌పల్లికి చెందిన జీడి మహేశ్ గ్రామంలో నూతన భవనాన్ని నిర్మిస్తున్నాడు. ఆ భవనం వద్ద ఆదివారం జీడి మల్లేష్, జీడి నర్సింహ, జీడి బాబులు మద్యం తాగుతుండగా జీడి మహేశ్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో వారు ఎదురుదాడికి దిగారు. దీంతో మహేశ్ బామ్మర్దులైన జూపల్లి మహేష్, నాగరాజులను పిలవడంతో ఘటన స్థలానికి చేరుకున్నారు. వారు మద్యం తాగుతున్న వారితో గొడవకు దిగారు. ఇరువర్గాలు కత్తులతో దాడి చేసుకోవడంతో గాయాలైయాయి. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో శామీర్‌పేట్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దరాప్తు చేస్తున్నారు.


**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client **Smt. NASREEN BANU**, W/o Sri. Naveed Saleh Ganam, Age 42 years, Occ: House wife, R/o H. No.19-5- 44/A/90, Kishan Bagh, Asad Baba Nagar, Bahadurpura, Hyderabad-064 has entered into an 'AGREEMENT OF SALE WITH POSSESSION' on dt. 16-07-2024 in respect of Agricultural lands admeasuring **Ac.00-20 Guntas in Sy. No. 86/EE/1, admeasuring Ac.00-20 Guntas in Sy. No. 86/U/1 and admeasuring Ac.00-03 Guntas in Sy. No. 86/EE/2,** thus the total admeasuring **Ac.01-03 Guntas Situated at BOGARAM REVENUE VILLAGE, Keesara Mandal, Medchal- Malkajgiri District** with it's absolute owner and possessor Smt. K. INDIRA w/o late K. Srinivas Reddy through Sale Deed No. 4865/2013, SRO, Keesara and with her Digital Pattadar Passbook vide no. T06070150536, 935 issued by Tahsildar, Keesara as bounded by **North:** Part of Sy. No. 90 & 91, **South:** Bogaram to Barshagudam Road, **East:** Part of Sy. No.86, **West:** Existing HMDA Venture.

If Any person/s, Company, Bank, Firm Financial Institution or Department having any objection, claim, right, charge or interest and who already filed any suit, claim, dispute, petition, appeal or other like proceedings or obtained any decree, award or other order concerning the subject matter whatsoever that may be on the above said properties or any portion thereof must notify the same to the below with documentary proof, to submit all their objections and claims in writing along with supportive documentary proofs thereof, to the undersigned within a period of seven (7) days of the date of publication of this notice, failing which "my client" will presume that no adverse claims are objections concerning the said properties are exist or if they do exist, they stand waived hereinafter; and in such event my client will proceed to complete the transaction of sale an envisaged by both the parties, so please do note.

Sd/- **R. VINOD KUMAR, K. R. GANESH**
**ADVOCATES**
Office: H. No: 1-4-80/195A, First Floor, SBO Colony, Hi-Tension Road, Sanikpuri, Secunderabad-094.
Cell: 9290000929, 9948098480.